COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 13 ఆగస్టు, 2022.

**ఆగస్టు 15 స్వాతంత్రోద్యమ పరిరక్షణకై ప్రతిజ్ఞ**

**పార్టీ కార్యాలయాలపై జాతీయ పతాకాల ఆవిష్కరణ**

**పార్టీ శ్రేణులకు సిపిఐ(ఎం) పిలుపు**

75 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని, స్వాతంత్ర్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ప్రతిజ్ఞలు చేయాలని పార్టీ శ్రేణులను సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ కోరుతుంది. సభ్యులు, సానుభూతిపరులు, శ్రేయోభిలాషులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో వేలాది ప్రజలు, యోధులు బలయ్యారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టులు ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో ముందుండి నడిచారు. అనేక మంది జైళ్ళలో మగ్గారు. స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం, ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కమ్యూనిస్ట్ పార్టీ సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాటం కొనసాగిస్తూనే ఉంది. కాని స్వాతంత్ర్యానంతరం ఆ లక్ష్యాలనుండి కాంగ్రెస్ వైదొలిగింది. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని విధ్వంసం చేయడానికి బిజెపి పూనుకున్నది. స్వాతంత్రోద్యమంతో ఏమాత్రం సంబంధంలేని ఆర్ఎస్ఎస్, బిజెపిలు నేడు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ అధికారాన్ని చెలాయిస్తున్నాయి. ఇలాంటి దుష్టశక్తుల నుండి భరతమాతను విముక్తి చేయటానికి యువతరం నడుం కట్టాలి.

ఎనిమిదేళ్ల మోడీ పాలనలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వీధులు పాలు చేసింది. ఆర్థిక అసమానతలు పెరిగాయి. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయలేదు. ధరలు పెంచింది. అవినీతి పెరిగింది. విదేశీ శక్తుల జోక్యం పెరిగింది. కార్పొరేట్ కంపెనీలకు దేశాన్ని తాకట్టు పెట్టింది. దేశంలో మత కల్లోలాలు సృష్టించి బలహీనపరిచి మరో మారు సామ్రాజ్యవాదుల కబంధ హస్తాల్లోకి దేశాన్ని నెట్టటానికి బిజెపి ప్రయత్నిస్తోంది. ప్రజాస్వామ్యాన్ని, పౌర హక్కులను అణిచివేస్తున్నది. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాద ధర్మాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ స్థితిలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత నేడు ప్రజలపై వుంది.

స్వాతంత్ర్య దినోత్సవ 75 వార్షికోత్సవాల సందర్భంగా ఆగస్టు15న జాతీయ జెండాలను ఆవిష్కరించి, ప్రతిజ్ఞలు చేయాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి